క్లుప్తంగా

విద్యార్థులకు వైద్యపరీక్షలు



ధన్వాడ: మండలంలోని గున్ముక్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ మేరకు.. విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. విద్యార్థులు పౌష్టికాహారం మంచిగా తీసుకోవాలని వాటి ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జ్యోతి ప్రకాష్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాసులు, స్వాతి, సిబ్బంది అనంతలక్ష్మి, కంటి డాక్టర్ నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

కోస్గి: జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి శిబిరం విజయవంతమైంది. స్థానిక ప్రభుత్వాస్పత్రి ఆవరణలో నిర్వహించిన ఈ శిబిరంలో నేత్ర వైద్యుడు భాస్కర్‌గౌడ్ మొత్తం 30మందికి కంటిపరీక్షలు చేశారు. వీరిలో 20 మందికి కంటిలో శుక్లాలు గుర్తించారు. కంటి శుక్లాలు ఉన్న వారికి పాలమూరు జిల్లా కేంద్రంలోని లయన్ రాంరెడ్డి కంటి ఆస్పత్రిలో ఉచితంగా ఆపరేషన్లు చేస్తామన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ పూర్ణచందర్ యాదవ్, ప్రతినిధి వెన్న శేఖర్ పాల్గొన్నారు.

14న ఉచిత వైద్యశిబిరం..

కృష్ణా: మండలంలోని కున్సిలో జైనమందిరంలో ఈ నెల14న ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శ్రేణిక్‌కుమార్ దోశి తెలిపారు. గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గురువైన శ్రీ విజయరాజ్‌తిలక్ సురూజీ జన్మదినం సందర్భంగా మండల ప్రజలకు ఉచితంగా అన్నిరకాల వైద్యపరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యులు శివప్ప సొకార్, నల్లె నర్సప్ప, జుట్ల అంబ్రేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

మద్దూరు: సీఎం సహాయ నిధినుంచి వచ్చిన చెక్కును గురువారం మండలంలోని ప్రాథమిక సహకార సంఘంలో సంఘం చైర్మన్ నర్సింహ గురువారం లబ్ధిదారుడికి అందజేశారు. కొత్తపల్లి మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా ఆయనకు రూ. 60వేల చెక్కు రావడంతో లబ్ధిదారుడికి అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. మండలంలోని లబ్ధిదారులు ఆస్పత్రి ఖర్చులకోసం నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

గుంతలు పూడ్చివేత



నారాయణపేట: రోడ్డు ప్రమాదాల నివారణకు మేము సైతం అంటూ పేట పోలీసు శాఖ గురువారం ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లా కేంద్రంలోని యాద్గిరి రోడ్డు నుంచి సింగారం చౌరస్తా వరకు ప్రధాన బీటీ రహదారిపై ఏర్పడిన ప్రమాదకరమైన గుంతలను ఎస్‌ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు కంకర డస్ట్ వేసి పూడ్చి వేయించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీస్ శాఖ చేస్తున్న కృషిని పట్టణవాసులు, వాహనదారులు ప్రశంసించారు. పోలీసులు అంజిలయ్య, గోపాల్, నర్సింహ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ప్రిన్సిపాల్‌కు సన్మానం



మాగనూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తు పదోన్నతిపై జిల్లా కేంద్రానికి వెళ్తున్న సుదర్శన్‌రావును గురువారం కళాశాల విద్యార్థులు, లెక్చరర్స్ సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్‌లు ప్రదీప్, గుండెరావు, సమంత, రేణుకాదేవి, బలరాజు తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం ఇవ్వాలి..

మరికల్: ఇటీవల కురిసిన వర్షాలలతో పంటలు నష్టపోయిన బాధిత రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని మాజీ జెడ్పీవైస్ చైర్మన్ సురేఖ అన్నారు. మండలం శివారులోని వర్షాలకు దెబ్బతిన్న కందిపంటలను గురువారం ఆమె పరిశీలించారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిల్లో నష్టపోయిన పంటలను పరిశీలన చేసి నష్టం అంచన వేయాలని సూచించారు. కార్యక్రమంలో హన్మిరెడ్డి, యాదయ్య, నరేష్ పాల్గొన్నారు.



మరో అవకాశం

అర్హత ఉండి రైతు రుణమాఫీ కాని రైతుల కోసం ఫ్యామిలీ గ్రూపింగ్

- రేషన్ కార్డు లేని రైతుల వివరాల సేకరణ
- ఇప్పటివరకు 48శాతం పూర్తి



దామరగిద్ద రైతు వేదికలో ఫ్యామిలీ గ్రూపింగ్ చేస్తున్న అధికారులు

దామరగిద్ద: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ అమలులో విధించిన నిబంధనలలో అర్హత ఉండి, రేషన్ కార్డు నిబంధనతో కార్డులేని వారికి రుణమాఫీ కాకపోవడంతో ప్రభుత్వం మాఫీవర్తించేలా అవకాశం కల్పించింది. ఇందుకు మండలాల వారీగా వ్యవసాయ అధికారులను నోడల్ అధికారులుగా నియమించి రుణమాఫీ వివరాల సైట్‌లో రేషన్‌కార్డులేని రైతులు వివరాలను రైతు ఫొటోక్యాప్చర్ ద్వారా నమోదు చేస్తున్నారు. కాగా వారంరోజులకు పైగా వివరాల నమోదు ప్రక్రియ చేపట్టిన నేటికి 48శాతం మంది రైతులు మాత్రమే తమ ఫొటో క్యాప్చర్‌తో అప్‌డేట్ చేయించుకున్నారు.

నేటికి సంఖ్య–6648

జిల్లాలో రేషన్‌కార్డు లేని కారణంగా పంటరుణం మాఫీకాని రైతుల సంఖ్య–12324 రేషన్ కార్డు లేని కుటుంబాల వివరాల నమోదుతో మాఫీవర్తింపచేసేలా వెబ్‌సైట్‌లో కుటుంబ సభ్యుల్లో రుణగ్రహీత లేదా కుటుంబ పెద్దలతో ఫొటోక్యాప్చర్ చేసుకోవడంతో రుణమాఫీ వర్తింపజేసేలా సైట్‌లో నమోదుచేస్తున్నారు. కాగా గతకొన్ని రోజులుగా మండల నోడల్ అధికారుల సమక్షంలో ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ చేపట్టిన ఇప్పటివరకు 5854 మంది రైతులు మాత్రమే ఫ్యామిలీ గ్రూపింగ్‌తో ఫొటోక్యాప్చర్ చేసుకున్నారు. ఇంకా 6470మంది రైతులు ఫొటోక్యాప్చర్ దరఖాస్తు చేసుకోకపోవడంతో పెండింగ్‌లో ఉంది. రైతులు విధిగా గ్రూపింగ్ ప్రక్రియ చేసుకుంటేనే రుణమాఫీ వర్తిస్తుందని అధికారులు తెలియజేస్తున్నారు.

రైతులు దరఖాస్తు చేసుకోవాలి..



జిల్లా వ్యాప్తంగా 11 మండలాల పరిధిలో 12324రైతులకు రేషన్‌కార్డు లేని వారికి నోడల్ అధికారుల ద్వారా వెబ్‌సైట్‌లో ఫొటోక్యాప్చర్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఇప్పటివరకు 5854మంది రైతులు అప్‌డేట్ చేసుకోగా మిగిలిన 6470మంది అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంది. బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్ లింక్ లేని వారికి లేదా నోడాటా ఫౌండ్ అనే కారణం చేయించే వారికి ఆయా బ్యాంకులో కోర్‌బ్యాంక్ సిస్టం (సీబీఎస్) నమోదు చేస్తున్నారు. మిగిలిన రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించి నమోదు చేసుకోవాలి

– జాన్‌సుధాకర్, జిల్లా వ్యవసాయ అధికారి

రేషన్‌కార్డు లేని రైతులు 940మంది

మండలంలోని అన్నిగ్రామాల పరిధిలో 940 మంది రైతులు ఆధార్‌కార్డు లేకపోవడంతో రుణమాఫీ నిలిచిందని అధికారులు సదరు రైతులు లిస్ట్‌ను ఆయా గ్రామాల రైతులకు చేరవేశారు. ఇప్పటివరకు 471మంది రైతులు మాత్రమే ఫొటోక్యాప్చర్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారని, మిగిలిన 469మంది రైతులు దరఖాస్తు చేసుకోలేదని మండల నోడల్ ఆఫీసర్ హరిత తెలియజేశారు.

సైబర్ నేరగాళ్లపై అవగాహన



పేటలో అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ సునీత

నారాయణపేట: సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురికాకుండా జాగ్రత్త వహించాలని ఎస్‌ఐ సునీత తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో మహిళ ఉద్యోగస్తులకు షీటీం పోలీసులు అవగాహన నిర్వహించారు. ఈ మేరకు ఎస్‌ఐ మాట్లాడుతూ.. మహిళలకు ప్రేమపేరుతో వేధింపులకు గురిచేసిన, షీటీం పోలీసులు నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే 1930టోల్ ఫ్రీ నంబర్‌కు డయల్100కి సమాచారమివ్వాలన్నారు. కార్యక్రమంలో షీటీం పోలీసులు బాలరాజు, సమీనా, చెన్నయ్య, మహిళ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

బాలల చట్టాలపై అవగాహన

మద్దూరు: విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న చట్టాలు, భద్రతపై పోలీసులు గురువారం రెనివట్ల ఉన్నత పాఠశాలలో అవగాహన కల్పించారు. ఈ మేరకు.. ఎస్‌ఐ రాంలాల్ మాట్లాడుతూ.. బాల్యవివాహాలతో వచ్చే అనర్థాలు, సెల్‌ఫోన్ వాడడంతో జరిగే నష్టాలను తెలియజేశారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. పదోతగరతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు రూ. వెయ్యి అందజేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ ఉస్మాన్, పాఠశాల హెచ్‌ఎం బాలరాజు, ఉపాధ్యాయులు బ్రహ్మయ్య, రాజేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్: దేశ ప్రతిష్టను దిగజార్చేలా విదేశాల్లో మాట్లాడిన కాంగ్రెస్ అగ్రనాయడు, పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే పార్టీ నుంచి బహిష్కరించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీ సత్యనారాయణ స్వామిచౌరస్తాలో రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆయన దిష్టి బొమ్మను దహనం చేశారు. ఆయన మాట్లాడుతూ.. విదేశాల్లో దేశానికి వ్యతిరేకంగా మాట్లాడడం దేశ ద్రోహమేనని అన్నారు. నిజానికి కాంగ్రెస్ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ఉంటే వందేమాతరం గీతం ఆలపించి ఉంటే వెంటనే రాహుల్ గాంధీని కాంగ్రెస్ నుంచి వెలివేయాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నేత విదేశాల్లో దేశానికి వ్యతిరేకంగా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాసులు, వెంకటయ్య, కె.శ్రీనివాసులు, సత్యయాదవ్, రఘువీర్ యాదవ్, ప్రతాప్ రెడ్డి, రఘురామయ్య గౌడ్, సిద్ది వెంకట్ రాములు, సత్య రఘుపాల్, గోపాల్యాదవ్, శ్రీనివాస్, రాము, పాండు, దత్తు, సత్యనారాయణ, సాయిలు, సంతోష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి సేవలు చిరస్మరణీయం



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నారాయణపేట: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) మృతి దేశానికి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి జి. వెంకట్రామరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి కొండన్న తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు.. ఎంపీగా ఆయన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోపాల్, బాల్‌రాం, జిల్లా నాయకులు కాశప్ప, శివకుమార్, మహేష్‌కుమార్‌గౌడ్, నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు

గుట్కా పాకెట్ల పట్టివేత

నారాయణపేట: జిల్లా కేంద్రంలోని సరాఫ్ బజార్‌కు చెందిన అశోక్ ప్రసారికి చెందిన కిరాణా షాపులో ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను అమ్ముతున్నారన్న పక్క సమాచారంతో గురువారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి రూ.10,555 విలువ గల గుట్కాలను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అశోక ప్రసారిపై కేసు నమోదుచేసి విచారణ చేపట్టినట్లు ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

పాఠశాలలో శ్రమదానం

ఊట్కూరు: మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం హెచ్‌ఎం కుసుమ ఆధ్వర్యంలో విద్యార్థులచే శ్రమదాన కార్యక్రమం చేపట్టారు. ఇటీవల కురిసి భారీ వర్షాలకు పాఠశాల ఆవరణలో గుంతలుగా మారింది. దీంతో విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు కలిసి మొర్రం మట్టిని పాఠశాల ఆవరణలో వేసి చదును చేశారు. శ్రమదానం చేయడంపై పలువురు అభినందించారు.

జాతీయ విపత్తుగా ప్రకటించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

నారాయణపేట: అకాల వర్షాలు అతివృష్టితో భారీగా నష్టపోయిన ప్రజలను ఆదుకోవడానికి అతివృష్టిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ జిల్లా కార్యదర్శి కొండన్న డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపుమేరకు గురువారం ఆ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపోయిన రైతులకు ఎకరా పంటకు రూ.30వేల సాయం, వర్షాలతో చనిపోయిన వారికి రూ.10 లక్షల పరిహారం, ఇండ్లు ప్రతి పేదలకు కొత్తఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు వెంకటేష్, సంతోష్, నర్సింహులు, చెన్నప్పతోపాటు ఏఐటీయూసీ, డీహెచ్‌పీఎస్ నాయకులు శ్రీనివాసులు, హన్మంతు, నర్సింహులు, వెంకటయ్య, సమరసింహారెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



మక్తల్: ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని జిల్లా అధ్యక్షుడు శేర్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అనుగొండ, కర్ని, గడ్డంపల్లి ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో తపస్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొని మాట్లాడారు.. ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి, పాతపెన్షన్ విధానాన్ని ఉపాధ్యాయ ఉద్యోగులకు పునరుద్ధరించాలన్నారు. రవీందర్, రాకేష్, రామాంజనేయులు, లలితబాయి, హన్మంతుగౌడ్, సబిత, రవీందర్‌రెడ్డి, శ్రీలత, అనిల్‌రెడ్డి, నరేష్, రాముగౌడ్, పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనుల పరిశీలన

నారాయణపేట రూరల్: బీజేపీ జిల్లా కార్యాలయాన్ని కార్తీకమాసంలో ప్రారంభించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కో– శాధికారి శాంతికుమార్ తెలిపారు. గురువారం జిల్లాలో నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను పరిశీలించారు. బీజేపీ కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు.

గణనాథులకు పూజలు

పట్టణంలోని పళ్ల ధరణి దీక్షిత్ ఇంట్లో ఉన్న గణనాథుని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, కె. రతంగ్ పాండురెడ్డి, జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాసులు, వెంకట్ రాములు, రఘురామయ్య గౌడ్, బీజేవైఎం జిల్లా కో–శాధికారి మని మోడీ, మదన్, వెంకటయ్య, రాము, శ్రీనివాస్‌రెడ్డి, పాండు, సత్యనారాయణ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నారాయణపేట రూరల్: స్థానిక శ్రీసాయిబాబా ఆలయంలో గురువారం నిర్వహించిన వైద్య విజ్ఞన సదస్సు విజయవంతమైంది. హైదరాబాద్ జెన్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ చాణిక్య, విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై ఆర్‌ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇచ్చారు. దీర్ఘ కాలిక వ్యాధులకు హోమియో చికిత్స, సీజనల్ వ్యాధులు, వర్షాకాలం దృష్ట్యా వచ్చే రోగాలకు సంబంధించి నివారణ విషయాలను తెలియజేశారు. అటు తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలను రోగులకు చెప్పాలన్నారు. ప్రథమ చికిత్సలు చేసే విషయంపై సూచనలు చేశారు. డాక్టర్ సుశధాకర్‌బాబు, డాక్టర్ భాగ్యవతి, ఆర్‌ఎంపీ సంఘం నాయకులు నర్సింగ్‌రావు, జమీర్‌పాషా, అర్విద్, ఖాసీం, గోపాల్, సత్యకుమార్, నాగమణి, సబిత, శ్రీనివాస్, నారాయణ పాల్గొన్నారు.

కరపత్రం విడుదల

మాగనూర్: మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ సురేష్ చేతుల మీదుగా సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. ఈ మేరకు.. పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎలిగండ్ల వెంకటేష్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 30సమాచార హక్కుచట్టం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే అవగాహన సదస్సు విజయవంతం చేయాలని కోరారు.

లయన్స్ క్లబ్ సేవలు ఎనలేనివి



మాట్లాడుతున్న గురునాథ్‌రెడ్డి

దామరగిద్ద: లయన్స్‌క్లబ్ సమాజానికి అందిస్తున్న సేవలు ఎనలేనివని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్, కోడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సంజయ్‌ఫాంహౌస్‌లో లయన్స్‌క్లబ్ గవర్నర్ హరినారాయణ బట్టడ్ ఆధ్వర్యంలో మండలంలో నూతన లయన్స్ క్లబ్‌ను ఏర్పాటుచేశారు. ఈ మేరకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కోడంగల్ అధ్యక్షుడిగా కొనసాగుతు.. లయన్స్‌క్లబ్ ద్వారా సమాజానికి అందించిన సేవలను తెలియజేశారు. వేల మందికి కంటి ఆపరేషన్‌లు చేయించామన్నారు. అనంతరం విద్యార్థులకు బ్యాగులు, నోట్‌పుస్తకాలు, ప్రదానం చేశారు. లైన్ అధ్యక్షుడిగా భీమయ్యగౌడ్, కార్యదర్శిగా రవీంద్రనాథ్, కో–షాధికారిగా శీలం బసిరెడ్డి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రీజినల్ మెంబర్ అశోక్‌కుమార్‌యాదవ్, రవికుమార్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, నర్సప్ప, దామోదర్‌రెడ్డి, అశోక్‌కుమార్, రాఘవేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న సంస్థ సభ్యులు

ఊట్కూరు: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలుర ఉన్నత పాఠశాలల్లో గురువారం వైఆర్‌జీ కేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అశోక్ మాట్లాడుతూ హెచ్ఐవీ నాలుగు రకాలుగా సోకుతుందన్నారు. హెచ్ఐవీ, క్షయ వ్యాధిపై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ సత్యనారాయణ, సంస్థ సభ్యులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



మక్తల్‌లో విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కృష్ణా: మండలంలోని కున్సి ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ఎనిమిదో తరగతి తనుజ కర్నెలో జరిగిన పోటీలో గెలుపొంది, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు గురువారం పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఈ మేరకు.. పీడీ సౌమ్య మాట్లాడుతూ.. ఈ నెల 13, 14, 15 తేదీలలో హైదరాబాద్‌లోని మౌలాలీలో జరిగే సబ్‌జూనియర్ ఖోఖో పోటీలలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రజాప్రతినిధులు,నాయకులు ఆ విద్యార్థిని అభినందించారు.

మక్తల్: మండలంలోని కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఖోఖో పోటీలో గెలుపొంది, రాష్ట్ర స్థాయి పోటీలకు 30మంది క్రీడాకారులు ఎంపికైనట్లు గురువారం పాఠశాల పీఈటీ, పీడీ బి. రూప తెలిపారు. ఎంపికైన వారు ఈ నెల 12నుంచి 6 గంటలకు మహబూబ్‌నగర్‌లో బి.రూప, పీడీ వెంకటేశ్వర్లుకు బోనాఫైడ్, ఆధార్‌కార్డు, ఫొటోలు వారికి అందజేయాలని కోరారు. అనంతరం ఎంపికైన విద్యార్థులకు విశ్రాంతి పీఈటీ గోపాలం, జీహెచ్‌ఎం వెంకటయ్య, రమేష్ అభినందించారు.

నాణ్యమైన భోజనం అందించాలి



పాఠశాలను సందర్శించిన ఎంపీడీఓ

కృష్ణా: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీఓ జానయ్య సూచించారు. గురువారం మండలంలోని గుడెబల్లూర్‌లో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలతోపాటు అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధానంగా పాఠశాలలో వాడుతున్న సరుకులను, కూరగాయాలను, ఇతర సామగ్రి నాణ్యతను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షకాలంలో కావడంతో అంటురోగాలు ప్రబలకుండగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇందులో ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉన్నారు.

గణనాథులకు భక్తిశ్రద్ధలతో పూజలు



మరికల్‌లో గణనాథుడికి పూజలు చేస్తున్న మహిళలు

నారాయణపేట రూరల్: జై జై గణనాథ అంటూ స్వామివారు భక్తుల చేత విశేష పూజలు అందుకుంటున్నారు. పట్టణంలోని గ్రామ గ్రామన కొలువుదీరిన గణనాథులకు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. మరోవైపు ఐదు రోజులపాటు భక్తుల చేత పూజలందుకున్న గణనాథులను పలు గ్రామాల్లో భక్తులు నిమజ్జన ఉత్సవాలు కనుల పండవగా నిర్వహించారు. అలాగే స్థానిక బసవేశ్వర ఆలయం, మహంకాళి ఆలయం, శాతవాహన కాలనీ తదితర చోట్ల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు.

ఊట్కూరు: మండలంలోని కొల్లూరు, ఓబులాపూర్ గ్రామాల్లో బుధవారం రాత్రి వైభవంగా వినాయక నిమజ్జనోత్సవాన్ని చేపట్టారు. యువకులు, చిన్నారులు భజనలు చేస్తూ గ్రామాల్లో శోభ యాత్ర చేపట్టి ఆయా గ్రామశివారులోని చెరువుల్లో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో భక్తులు మాజీ సర్పంచ్ భీంరెడ్డి, వెంకటేష్‌గౌడ్, అంజప్ప, రాజు, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మక్తల్: మండలంలోని మాద్వార్‌లో గురువారం వైభవంగా వినాయక నిమజ్జనోత్సవాన్ని చేపట్టారు. పట్టణంలోని గణనాథులకు భక్తులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. యువకులు, భజనలు చేస్తూ గ్రామాల్లో శోభ యాత్ర చేపట్టి ఆయా గ్రామశివారులోని చెరువుల్లో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో యువకులు తదితరకులు పాల్గొన్నారు.



దామరగిద్దలో..

మరికల్: మండల కేంద్రంలోని మల్లికార్జున యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి గురువారం మహిళ కూలీలు పూజలుచేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. అలాగే అన్ని మండపాల వద్ద భక్తులు పూజలు చేశారు. కమిటీ అధ్యక్షుడు నాగరాజ్, ప్రకాష్, శ్రీను, జగన్, రామచంద్రయ్యగౌడ్, రాజు, బాలు పాల్గొన్నారు.

దామరగిద్ద: మండల కేంద్రంలోని కాన్‌కుర్తిలో ఆరు రోజులు పూజలందుకున్న గణనాథులను గురువారం నిమజ్జనానికి తలించారు. యువజన సంఘాల సభ్యులు ప్రత్యేక అలంకరణతో వాహనాల్లో అలంకరించుకొని ఆటపాటలతో నిమజ్జనోత్సవాలను నిర్వహించారు.



కొల్లూరులో నిమజ్జనంలో పాల్గొన్న భక్తులు



శాతవాహన కాలనీలో పూజలు చేస్తున్న మహిళలు

ధర్నాను జయప్రదం చేయాలి

ఊట్కూరు: సీపీఎం ఆధ్వర్యంలో పేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వం రుణమాఫీ ప్రక్రియను షరతులు లేకుండా చేపట్టాలని కోరుతూ శుక్రవారం చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఎం నాయకులు శంకర్ కోరారు. గురువారం మండలంలోని ధర్నా కరపత్రాన్ని విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఎంతో మంది రైతులకు రుణమాఫీ కాకపోవడంతో బ్యాంకులు, కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో బాలరాజు, చంద్రప్ప, ఆంజనేయులు, ఉప్పరి రాజు, బుగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తీర్చండి

నారాయణపేట రూరల్: మండలంలోని జాజాపూర్‌లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ గురువారం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జీపీ కార్యాలయంలో గ్రామస్తులు మాట్లాడుతూ.. పంచాయతీ బోర్లను నీటిసరఫరాకు ఉపయోగించి కొంత సమస్యను తీర్చాలని కోరారు. గ్రామస్తులు జావీద్, మున్నిబా, శ్యామల, పార్వతి, సరోజ, కమల, వహీదా బేగం, నాగుబాయ్ పాల్గొన్నారు.